# మేమూ మనుషులమే!

Bhardwaj M Praveen

మేమూ మనుషులమే!

# 1

"ఛీ. ఈ ఇంట్లోవాళ్లకి నేనెంత బాగా చదివినా లక్ష్యం లేదు. అన్నీ నా తప్పులే కనబడుతున్నాయి వాళ్లకి" రుసరుసగా లోపలికి వచ్చి, తాత రూంలో సోఫామీద తన చున్నీ పడేసి, కోపంగా కూర్చుంది అపర్ణ.

"ఏమయింది తల్లీ? ఎందుకంత బాధపడుతున్నావు?ఎవరేమన్నారు?" బుజ్జగిస్తూ అడిగాడు తాత ప్రసాద్.

"నాకు ఈ సారి ఎమ్సెట్ లో రాంక్ 1516 వచ్చిందా? అది నీ కోడలు గారికి నచ్చలేదు. మీ అబ్బాయి గారికైతే మరీ నచ్చలేదు. "ప్రైవేట్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా కింద దీన్ని చదివించాలంటే, కనీసం 50 లక్షలు ఖర్చవుతాయి. మనకి అంత స్తోమత లేదు" అంటున్నారు వాళ్ళు."

"అదీ నిజమే కదా అప్పూ. అంత డబ్బు వాళ్ళెక్కడినించి తెస్తారు?"

"నువ్వు వాళ్లని సపోర్ట్ చేసుకుంటూ మాట్లాడకు. రెండునెలలు, డైలీ 20 అవర్స్ చొప్పున నిద్రాహారాలు మాని చదివితే, ఆ రాంక్ వచ్చింది. నా ఫ్రెండ్స్ కి 2000 పైనే రాంకులు వచ్చాయి. వాళ్ళంతా డెంటల్ లో సీట్ వచ్చినా జాయిన్ అయిపోతామంటున్నారు."

"అయితే ఏమిటీ నీ ప్రోబ్లెమ్?"

"నా ఫ్రెండ్ కళ్యాణికి 2050 రాంక్ వచ్చిందని నీకు తెలుసు కదా? దానికేమో మెడిసిన్ సీట్ వస్తోంది. నాకైతే డౌట్."

"మరి కౌన్సెలింగ్ లో ఆ కన్వీనర్ నే అడగలేకపోయావా?"

"అడిగాను. నేను కాదు. డాడీయే అడిగారు. దానికి ఆ కన్వీనర్ గారు చెప్పిన సమాధానం విన్నాకే, మీ కోడలు గారు నన్ను తప్పు బడుతున్నారు" అంది అపర్ణ.

"వాటీజ్ ఇట్?"అడిగారు తాతగారు.

"మా ఫ్రెండ్ ST స్టూడెంట్ ట. దానికి ST కోటాలో ఈ సీట్ వస్తుందిట. నేను ఫార్వర్డ్ కాస్ట్ కాబట్టి, నాకు రాదు. అదీ మీ కోడలిగారి కోపానికి కారణం." అంది అపర్ణ.

"ఓహో. ఈవాళ కౌన్సెలింగ్‌కి వెళ్ళివచ్చారా? మీకు సీట్ రాలేదా? అందుకని మీ అమ్మ నీ మీద కోపం చూపిస్తే, దాన్ని నువ్వు నా మీద చూపిస్తున్నావా? ఆర్ యూ నాట్ రాంగ్?" అడిగారు తాతగారు.

"తాతా. నా ఫ్రెండ్స్ అందరిలోకీ నాకే మంచి రాంక్ వచ్చింది. 1516 అంతే అంత తక్కువ రాంక్ ఏమీ కాదు. ఈ రిజర్వేషన్లూ అవీ లేకపోతే, నాకు ఖచ్చితంగా సీట్ వచ్చేది. నాకన్నా రాంక్ తక్కువొచ్చినా, ఇంటర్‌లో మార్కులు కూడా తక్కువే వచ్చినా, మా ఫ్రెండ్ కళ్యాణికి మెడిసిన్‌లో సీట్ వస్తోంది. నాకు రావడం లేదు. ఈజ్ దిస్ నాట్ గ్రాస్ ఇన్ జస్టిస్?" ఆవేశంగా అడిగింది అపర్ణ.

"యస్. కానీ నీకు ఇప్పుడు లేడీస్ కోటా లో సీట్ వస్తే? ఏ 1200 రాంక్ లోనో ఉన్న కుర్రాడికి రాకుండా, 1516 రాంక్ లో ఉన్న నీకు సీట్ వస్తే, తీసుకుంటావా?" అడిగాడు తాత.

"వై నాట్? సీట్ కోసమే కదా ఇంత ప్రయత్నమూ కూడా? అయినా వుమెన్స్ కోటా లో కూడా నాకు రాదు అని తెలిసి పోయిందిలే" అంది అపర్ణ.

"అయితే కాస్సేపు కూల్ డౌన్ డియర్. బాత్ రూమ్ లోకి వెళ్ళి ఫ్రెష్ అప్ అయి రా. నీతో పూర్తిగా ఈ విషయం డిస్కస్ చేస్తాను" అన్నారు ఆ తాత గారు.

కాస్సేపు పోయాక ట్రే లో కూల్ డ్రింక్స్ పట్టుకుని, తాత దగ్గరికి వచ్చింది అపర్ణ.

"ఇప్పుడు చెప్పు నీ ఆర్గ్యుమెంట్ ఏమిటో? నీ కోడలిని కానీ, కొడుకుని కానీ సపోర్ట్ చేశావో... అంతే! ఇంక నీతో నేను మాట్లాడను. తమ్ముడు బాబీ కూడా నీతో మాట్లాడడు" బెదిరిస్తున్నట్టుగా అంది అపర్ణ.

"నీకు నేను ఎప్పుడూ లోకువే కదా? తాతని అలాగేనా గౌరవించడం?"

"తాతల్ని గౌరవించరు. అభిమానిస్తారు. అది తెలుసుకో" మాటకిమాట జవాబిచ్చింది అపర్ణ.

"నాదే తప్పు. తెలుసుకున్నానులే. పోనీ ఈ విషయం చెప్పు. నీకు 1516 రాంక్ వచ్చినా, నీకు సీట్ రావడం లేదు. అదే మీ ఫ్రెండ్ కి 2050 రాంక్ వచ్చినా ST కోటాలో సీట్ వస్తోంది. ఇదేనా నీ ఇర్రిటేషన్ కి కారణం?"

"కరెక్ట్. నాకన్నా తక్కువ రాంక్ వచ్చిన వాళ్ళకి సీట్ వస్తుంటే నాకు బాధగా ఉండదా?"

"ఆ విషయం పక్కన పెట్టు. నీ ఫ్రెండ్ కి ST కోటాలో సీట్ రావడం సమంజసం కాదు. కానీ నువ్వే, "నాకు వుమెన్స్ కోటాలో సీట్ వస్తే తీసుకుంటానూ, 1200 రాంక్ లో ఉన్నకుర్రాడికి రాకపోయినా సరే" ... అని అన్నావు జ్ఞాపకం ఉందా?"

"యస్. అన్నానేమో"

“అంటే నీకు సీట్ రావడానికి ఆ 1200 రాంక్ వచ్చినవాడు తన సీట్ కోల్పోయినా ఫరవాలేదు. కానీ, 1516 రాంక్ లో ఉన్ననీ బదులుగా, 2050 రాంక్ వచ్చిన ఆ ST అమ్మాయి సీట్ తెచ్చుకోవడం... నీకు చాలా ఘోరంగా కనిపిస్తోంది. అవునా?"

“ప్రతీ విషయం లోనూ నువ్వు అలాగే మాట్లాడుతావు. అసలు ఈ రిజర్వేషన్స్ అంటూ లేకపోతే, మా అందరికీ సీట్స్ వచ్చేవి కదా? 2000 సీట్స్… అలాగే ఫస్ట్ 2000 రాంక్స్. సరిపోయింది కదా?”

“అవును. మరి రిజర్వేషన్స్ లేకపోతే అలాగే జరుగుతుంది, కానీ రిజర్వేషన్స్ ఉన్నాయి కదా?”

“గత 60 ఏళ్ళనుంచీ కూడా రిజర్వేషన్సేనా?ఎన్నాళ్ళు? ఇంకో వందేళ్ళదాకా ఈ రిజర్వేషన్స్ ఇవ్వాలా?” కోపంగా అడిగింది అపర్ణ.

“అన్నేళ్ళు అఖ్కరలేదు కానీ, మనం SC ST లని మనతో సమానంగా చూస్తే... ఈ రోజే ఈ రిజర్వేషన్స్ కి స్వస్తి చెప్పచ్చు”

“ఇప్పుడు వాళ్ళని మనతో సమానం గా చూడడం ఏమిటి? వాళ్లని నెత్తిన పెట్టుకుంటున్నాం కదా?”

“నిజంగానా?”

“అవును. ఇప్పుడు అన్నిటా వాళ్ళదే హవా. మన కలెక్టర్ ఐ ఏ ఎస్ వాడైనా ST కోటా వాడు. గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ది బీసీ కోటా. మన కార్పొరేటర్ ది లేడీస్ కోటా. మన MLA ది ఎస్ సీ కోటా. వీళ్లే కదా మన ప్రభువులు? మరి మనం వీళ్ళ మాట వింటున్నట్టే కదా?”

“డోంట్ ట్రై టు విన్ ది ఆర్గ్యుమెంట్. సీ ది ఫాక్ట్స్. నువ్వు ట్రైన్ లో వెడుతున్నావు అనుకుందాం. నీ పక్కన ఒక సీటు ఖాళీగా ఉంది. ఒక మాల వనితా, ఇంకో ముష్టెత్తుకుంటున్న అమ్మాయితో బాటు, ఇంకో పెద్దమనిషి కూడా ఆ సీట్ కోసం పోటీగా ముందుకు వస్తున్నారు. అప్పుడు నువ్వెవరికి ఆ సీట్ ఇస్తావు?”

“డెఫినిట్‌గా ఆ పెద్దమనిషికే”

“మరి ఆ ముష్టి దానికి ఎందుకియ్యవు?”

“ఛీ. ఐ హేట్ ఇట్.”

“పోనీ, ఆ మాల స్త్రీ కి ఎందుకు ఇయ్యవు?”

“తాతా వాళ్ళ కంపుని భరించలేం వాళ్లని చూస్తేనే వాంతి వచ్చేస్తుంది”

“మరి నువ్వే ఇలాగ ప్రవర్తిస్తే, మిగతా వాళ్ళు నీకన్నా ఘోరంగా కూడా ప్రవర్తించచ్చు కదా? వాళ్ళిద్దరినీ బయటకి గెంటెయ్యచ్చు. లేదా కదులుతున్న రైలు లోంచే కిందకి తోసెయ్యచ్చు. ఆ సీట్ నీ సొంతం ఏమీ కాదు కదా? మరి అలాంటి స్త్రీలంటే నీకెందుకు అంత వివక్ష?”

అపర్ణ జవాబు చెప్పకుండా తాతయ్యనే చూస్తోంది.

“ఈ రిజర్వేషన్స్ ఎన్నాళ్ళు అని మనమే ప్రశ్నిస్తాం. కానీ మనమే ఆ SC లని మనతో సమానంగా చూడం. వాళ్లూ ఈ సమాజంలో భాగమే అని గుర్తించం. వాళ్ళకీ చీమూ నెత్తురూ ఉంటాయి తల్లీ. వాళ్లకీ ఆవేశాలూ, ప్రేమలూ ఉంటాయి. చదువు కోనంత మాత్రాన, నీ ఇంట్లో పని చేస్తున్నంత మాత్రాన వాళ్ళని

చులకనగా చూసే హక్కు నీకెక్కడిది? అలా ప్రవర్తించే మన పోలీసులూ, అధికారులూ తల బొప్పి కట్టించుకుంటున్నారు.

నీ విషయమే చూద్దాం. ఎన్ని సీట్లు ఉన్నాయో, ఫార్వర్డ్ కేస్ట్ కి ఎంత రాంక్ వస్తే సీట్ వస్తుందో, ముందే ఆ గణాంకాలు రెడీగా ఉన్నాయి కదా? రిజల్ట్స్ వచ్చాక రూల్స్ ఏమీ మారలేదు కదా? నువ్వు సరైన రాంక్ తెచ్చుకోకుండా, రిజర్వేషన్స్ ని తప్పుబడితే ఏం ప్రయోజనం?

నువ్వే చెప్పావు ఒక్క మార్క్ తేడాలో కొన్ని వందల రాంకులు మిస్ అయి పోతామని. 2050 రాంక్ కీ, 1516 రాంక్ కీ ఎన్ని మార్కుల తేడా ఉందో చెప్పు? లెస్ దాన్ టూ పర్సంట్? రైట్? అంతమాత్రాన ఆ ST స్టూడెంట్ పనికి రాకుండా పోతుందా? నువ్వే చెప్పావు. నీ ఫ్రెండ్స్ అందరిలోకీ నీదే బెస్ట్ రాంకని. అప్పుడు గర్వంగా ఫీలయ్యావు కూడా. మరి, ఆ ST అమ్మాయి 2050 రాంక్ తెచ్చుకుంటే అలా ఫీలవదా?

మన కలెక్టర్ ది ST కోటా అని అన్నావు. సో వాట్? ఏటా కేవలం వందమంది మాత్రమే సివిల్స్ క్లియర్ చేస్తున్నారు. ఆ వందమందిలో ఇతనొకడు. ఎంతకోటా లో వచ్చినా, అతని రాంక్ ఆ 100-150 మధ్యనే ఉంటుంది కదా? అలా ఎందుకు ఆలోచించవు? ఆ ప్రిన్సిపాల్ ది బీసీ కోటా అన్నదాంతో నీకేం సంబంధం? అలాగే వుమెన్స్ కోటా పెట్టకపోతే, స్త్రీలు ఉన్నత స్థానాల్లోకి ఎలా వస్తారు?

నీలో అంతర్గతంగా ఉన్న ఆ చులకన భావం పోయేంతవరకూ ఈ రిజర్వేషన్స్ అలాగే ఉంటాయి అప్పూ”

“తాతా. నన్ను అనవసరంగా తప్పు పడుతున్నావు. నాకు మెడిసిన్ లో సీట్ రాలేదనే బాధతో అన్నానే కానీ, రియల్లీ ఐ డోంట్ మీన్ ఇట్” అంది అపర్ణ.

“నాకు తెలుసు తల్లీ. యూ ఆర్ ఎ గుడ్ గర్ల్” ప్రేమగా అపర్ణని దగరికి తీసుకున్నాడు ప్రసాద్. “చూడు ఇప్పుడు నీకో స్టోరీ చెబుతాను. అందులో చాలా మట్టుకు ఫాక్ట్సే. ఈ STలకి సంబంధించినది. అంతెందుకు? మన కేర్ హాస్పిటల్ కార్డియాలజీ ఛీఫ్, మన ఫామిలీ డాక్టర్... నీ రోల్ మోడల్... దివ్యా మేడమ్ కథ ఇది.

మన ఛీఫ్ సెక్రెటరీ సుందర్, ST అని నీకు తెలుసా? అతను సివిల్ సర్వీసెస్‌కి మెరిట్ కోటాలోనే సెలెక్ట్ అయ్యాడు. అతని అసలు పేరు సుందర్ లోక్యా. ఇది తెలుసా? మన అడిషనల్ డీజీ రాకేష్ బానోత్. అతను ST అని నీకు తెలుసా? అతను కూడా మెరిట్ కోటాలోనే సెలెక్ట్ అయ్యాడు. మరి వీళ్ళనేమంటావు?

ప్రపంచం లోని రిఛెస్ట్ టాప్ 50 లోనూ బీ ఆర్ ఆయిల్స్ ప్రెసిడెంట్ ఒకడు. అతను రవీ బానోత్. అతను కూడా STనే. ఇది తెలుసా? వీరందరూ కూడా కష్టపడి పైకొచ్చిన వాళ్ళే.

ఒక ఆశయాన్ని సాధించుకోవాలంటే ఎంత కష్టపడాలీ అన్నది వీళ్లని చూస్తే తెలుస్తుంది తల్లీ. ఈ సుందర్ గారు మేజర్ ఇండస్ట్రీస్ సెక్రటరీ గా ఉన్నప్పుడు, నేను అప్పట్లో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేశాను. కాబట్టి, నాకు తెలుసు.”

"అయితే కమాన్ షూట్" ఎప్పుడు వచ్చాడో తెలియదు కానీ అపర్ణ తమ్ముడు బాబీ కూడా అక్కడికి వచ్చి, అక్క పక్కనే కూర్చున్నాడు.

"అయితే కాస్సేపు ఆగు తాతా. పెద్దక్క పిల్లలు దత్తూ, పృధ్వీ కూడా వచ్చేస్తారు. ఐదు నిముషాలు పోయాక స్టార్ట్ చెయ్యి" అంది అపర్ణ.

ఈ లోపులో దత్తూ, పృధ్వీ కూడా జాయిన్ అయ్యారు.

"అప్పూ. ST లు ... అందులోనూ లంబాడా జాతులు... అందులోనూ దొమ్మరాటలు ఆడేవారు అంటే, పోలీసులకీ, న్యాయవాదులకీ, ఇతరులకీ ఎంత చులకన భావం ఉంటుందో, తెలుసు కోండి. "మేమూ మనుషులమే" అని వాళ్ళు మొత్తుకుంటున్నా, మనం ఆ మాటలని వినం. వాళ్ళు మనకంటే ఎంత తక్కువో ప్రూవ్ చెయ్యడానికే ప్రయత్నిస్తాం. అలాంటి పరిస్థితులని ఎదుర్కొని, సక్సెస్ ఫుల్ గా జీవితం లో సెటిల్ అయిన STల కథ ఇది..

సుందర్ గారు మేజర్ ఇండస్టీస్ సెక్రెటరీ గా ఉన్నప్పుడు, నేను ఆయన వద్ద అసిస్టెంట్ సెక్రెటరీ గా పనిచేశానని నీకు ముందే చెప్పాను. ఆయన అప్పుడప్పుడు నాతో చెప్పిన విషయాలనే, నా ఊహలు జోడించి మీకు చెబుతున్నాను. వాళ్ళని కూడా మనుషులుగా గుర్తించమన్నదే దీని సారాంశం.

అదిలాబాద్ జిల్లాలోని గోండ్ ల గురించి తెలుసు కదా? అలాగే పాతతరం నటుడు పంకజ్ అగ్నిహోత్రీ, అలాగే మహారాష్ట్రా మాజీ డీజీ విజయ్, మాజీ కేంద్రమంత్రి సంజయ్‌ల గురించి వినే ఉంటారు. నిర్మల్ నుంచి నిజామాబాద్ వచ్చేదారిలో, వీళ్లని దారుణంగా హత్య చేశారని, అప్పట్లో ఈ 'గోండ్'జాతి వాళ్ళ మీద కేసు పెట్టారు పోలీసులు.

మేమూ మనుషులమే!

"మాకేం తెలవదు బాబోయ్. మేము అసలే సంచార జాతుల వాళ్లం. నిర్మల్ నుంచి కడెం వస్తున్నాం. దారిలో అక్కడికి దగ్గరలో బస చేశాం. అక్కడే ఈ హత్యలు జరిగాయంటున్నారు పోలీసులు. నిజంగా మాకు ఇవేమీ తెలియవు" అన్నారు వాళ్ళు. మన పోలీసులు వినలేదు. మొత్తం తండా లోని జనాన్ని అరెస్ట్ చేసేశారు. కేసు నడిచింది. వీళ్ళెవరూ బెయిల్ కూడా కోరలేదు. వీళ్ళు బెయిల్ అడిగితే మాత్రం, వీళ్లకి జామీను ఇచ్చేదెవరు? ఆ బెయిల్ కి సరిపోయిన డబ్బు వీళ్ళెక్కడనుంచి కట్టగలరు? అలాంటి వాళ్లమీద పెట్టిన కేసు ఏవిధంగా విచారించబడిందో... వినండి.

## 2

ఈ కేసు ఆర్మూరు మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలు అయ్యింది. హతుల బంధువులు తమ పలుకుబడిని ఉపయోగించి, ఆ కేస్‌ని హైదరాబాద్‌లో విచారించేలా ఒత్తిడితెచ్చారు. ప్రభుత్వం వారి ఒత్తిడికి తల ఒగ్గింది.

హతుల్లో ఒక రిటైర్డ్ డీ జీ, ఒక సీ ఐ, పేరు ప్రఖ్యాతులు సంపాదించిన వెనుకటితరం నటుడూ, ఇంకొక ఎంపీ కూడా ఉన్నారు కాబట్టీ, కేసులో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా...నిందితులు కేసు నుంచి తప్పించుకోవచ్చు కాబట్టీ, కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసుని హైదరాబాద్ లోని ట్రయల్ కోర్టుకు బదిలీ చేసింది. హతుల బంధువుల తరపునుండి గానీ, నిందితుల నుంఛి గానీ, వాది ప్రతివాదుల న్యాయవాదులనుండి గానీ ఎటువంటి అభ్యంతరమూ రాలేదు. పైగా ఇది రెండు రాష్ట్రాలకి సంబంధించిన కేసు. ప్రాసిక్యూషన్ తరఫున లీడింగ్ లాయర్ సుధాకర్ నంబూద్రి వాదిస్తూండగా,

ఫెర్గూసన్ & కంపెనీ, Fox Mandal వారు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

నిందితులు బంజారా జాతికి చెందినవారవడంతో, లీగల్ అసిస్టెన్స్‌నీ పొందారు. నిందితుల తరపున ఆల్ ఇండియా ఎస్ సీ ఎస్ టీ అసోసియేషన్ వారు కూడా తమ సహాయ సహకారాలు అందిస్తున్నారు. ప్రముఖ లాయర్ రాధా సుందర్ గారిని నిందితుల తరపున వాదించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

ప్రాసిక్యూషన్ తరపున కేసు చాలా పకడ్బందీగా ఉంది. పోస్ట్ మార్టం చేసిప్పుడు తీసిన ఫొటోలూ, మృతుల తలలు గొడ్డల్లతో నరికి వేయబడిన ఫొటోలూ, ఆ డ్రైవర్లు కాళ్ళూచేతులూ తెగిపోయి కొన ప్రాణాలతో ఉండడం, వారిని పోలీసులు ఆస్పత్రిలో జాయిన్ చేసి, విషయాలు రాబట్టడం... ఇప్పుడు వారే ప్రత్యక్ష సాక్షులుగా ప్రాసిక్యూషన్ వారికి సాక్షులుగా మారడం... ఇవి కేసులో ముఖ్యాంశాలు.

వెనక వస్తున్న కార్లలోని ఎస్కార్ట్ సిబ్బందీ, అధికారులూ, ఇతరులూ...తమ కార్లు ఎందుకు వెనకబడ్డాయో, అంతా వివరంగా చెప్పడానికి రెడీగా ఉన్నారు. వాళ్ళవీ ముఖ్యమైన వాగ్మూలాలే! ఆ తరువాత సంఘటనా స్థలం వద్ద నివసించే ఇతర సాక్షులూ, పోలీసుల సాక్ష్యాలూ ఉండనే ఉన్నాయ్. నిందితుల్లో ఎవరికీ కూడా శిక్ష తప్పించుకునే అవకాశమే లేదు. అంత పకడ్బందీగా ఛార్జిషీటు తయారు చేశారు.

మేమూ మనుషులమే!

డిఫెన్స్ లాయర్ ఏదో నామ మాత్రానికే! నిందితులకి కూడా తమ వాదనని వినిపించుకునే అవకాశం ఇవ్వడానికి మాత్రమే ఈ ఏర్పాటు.

బార్ రూమ్ లో లాయర్లు కలుసుకున్నప్పుడల్లా, ఇదే విషయం మీద చర్చ జరుగుతోంది. ప్రాసిక్యూషన్ ఎలాగైనా గెలిచే కేసే ఇది. అటువంటప్పుడు రాధాసుందర్ గారు డిఫెన్స్ లాయర్ గా ఉండడానికి ఎలా అంగీకరించారు?

కానీ, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని అన్ని కోణాల్లోంచీ ఆలోచించింది. ఎవరో జూనియర్ లాయర్ ని ఏర్పాటుచేస్తే, ఆలిండియా ఎస్ టీ యూనియన్, బంజారా సమితీ...నిరశన ప్రదర్శనలు మొదలుపెట్టొచ్చు. అది ఇంకో అనూహ్య మైన రాజకీయ పరిణామానికి దారి తియ్యచ్చు. కాబట్టి కొంచెం పేరు ప్రఖ్యాతులున్న లాయర్నే నియమించడం మంచిదనుకుని, నిందితుల తరపున వాదించవలసిందిగా రాధాసుందర్ ని రిక్వెస్ట్ చేసింది రాష్ట్ర ప్రభుత్వం.

అలాగే కాకతీయా యూనివర్సిటీలో లంబాడా భాషల మీద రిసెర్చ్ చేసిన, ప్రొఫెసర్ రంగనాధాచారిని అధికారిక అనువాదకుడిగానూ నియమించింది.

ఇది ఎలాగూ ఓడిపోయే కేసే అని నిందితులకీ, డిఫెన్స్ లాయర్లకీ కూడా బాగా తెలుసు.

## 3

కోర్ట్ రూమ్:

విష్ణూభానోత్, యోగేంద్ర భూమ్యా,కేశవ్ లోక్యా, విక్రమ్ మంగ్లా, నిందితుల బోనుకి దగ్గరగా నిలబడ్డారు. వీరంతాకూడా 25 సంవత్సరాల లోపు యువకులే! వారి వెనుకగా పోలీసులు నిలబడ్డారు.

రాధా సుందర్ డిఫెన్సు తరఫునా, సుధాకర్ నంబూద్రీ ప్రాసిక్యూషన్ తరఫునా తమ తమ వాదనలు వినిపించడానికి ముందు, ఇంకోసారి తమవద్ద ఉన్న ఫైల్లల్లోని అంశాలను ఛెక్ చేసుకుంటున్నారు. సుధాకర్‌కి ఢిల్లీ, ముంబాయిల్లోని ఫేర్గూసన్ కంపెనీ లాయర్లూ, రాధాసుందర్ కి బంజారాసమితి లాయర్లూ, ఇంకా కొన్ని ప్రైవేట్ డిటెక్టివ్ ఏజెన్సీలూ తమ సహకారాన్ని అందిస్తున్నాయి.

కోర్ట్ హాల్లోకి జడ్జీగారు ఇంకా రాలేదు. అదే అదునుగా, కోర్ట్ హాల్లోనూ, అక్కడి వరండాలోనూ, లాయర్లూ, కక్షిదారులూ, పోలీసులూ కూడా మాట్లాడేసుకుంటున్నారు. కోర్ట్ హాల్లో సుధాకర్, రాధా కూడా మాట్లాడుకుంటున్నారు.

రాధ: సుధాకర్ అంకుల్! మధ్యాహ్నం నాకు పర్సనల్ వర్క్ ఉంది. పొద్దున్నే ఈ కేసు ముగించేద్దామా?

సుధాకర్: దానికేముందమ్మా.. ఈవాళ జస్ట్ బిగినింగ్. అంతే. కేసు పూర్వాపరాలు నేను చెప్పడం, నిందితులని ప్రవేశపెట్టడం, అంతవరకే. ఆ తరువాత జడ్జీగారు వేరే డేట్స్ ఇస్తారు. కాబట్టి, ఈవాళ నీ పనేం ఉండదు. హాయిగా వెళ్ళిపోవచ్చు. అయినా నాక్కూడా మధ్యాహ్నం ‘CAT’ లో ఇంకో కేసు ఉందిలే. కాబట్టి పొద్దున్నే ముగించేస్తాను.

రాధ: థాంక్యూ అంకుల్. మావారి ఆఫీసులో పనిచేసే కుర్రాడి గురించి అడిగారు కదా? ఆ సంబంధం మన మైత్రీకి బాగుండదని చెప్పమన్నారు సుందర్. ఆ కుర్రాడు గ్రూప్ –II లో సెలెక్ట్ అయి డిప్టీ తాసిల్దారుగా ఉన్నా, ఇప్పటికే అతను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1834**

* * *